

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

ఆదివారం,14 డిశంబర్ 2025 | 8 పేజీలు


# అన్నవరం దివ్యధామంపై ‘ఈవో వేండ్ర’ దృఢ సంకల్పం !



వేండ్ర త్రినాధరావు

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**

- భక్తులే దేవుళ్ళు - సంతృప్తే ఆలయ విధి
- అవినీతి, దళారీ వ్యవస్థకు తావు లేదు : ఈవో వేండ్ర త్రినాథ్ రావు ఉద్ఘాటన



కలియుగ వైకుంఠంగా భాసిల్లుతున్న అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంపై ప్రత్యేక దృష్టి సారించిన ఆలయ కార్యనిర్వహణాధికారి వేండ్ర త్రినాథరావు,దేవస్థానం పాలనలో ఒకసరికొత్త అధ్యాయాన్ని ప్రారంభించేందుకు సంకల్పించారు. ప్రతిభక్తులు ప్రశాంతవాతావరణంలో, సంపూర్ణ భక్తి భావంతో స్వామివారిని దర్శించుకుని,తమకష్టాలు త్వరగా తీరి,కోరికలు నెరవేరాలనే ఆకాంక్షతో కొండపై అడుగు పెడతారు. అలాంటి భక్తులకు సకల సౌకర్యాలు, పారదర్శక సేవలు అందించడమే ఆలయ ప్రధాన ధ్యేయం అని ఆయన సగర్వంగా ప్రకటించారు. శనివారం మధ్యాహ్నం ‘సూర్య’ బ్యూరోకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్.జె.డి.హెూదాలో ఉన్న ఈవో త్రినాథరావు ఆలయ పరిపాలన, భక్తుల సంక్షేమం, వ్రత పురోహితుల విధులపై పలు సంచలనాత్మక, చారిత్రక నిర్ణయాలను వెల్లడించారు.

**ఈవో ప్రకటించిన కీలక నిర్ణయాలు, భక్తులకు స్వర్ణయుగ హామీలు..**

- వైదిక ధర్మ రక్షణకు ప్రాధాన్యం
- వైదిక ధర్మాలు మరియు ఉత్సవ నిర్వహణలో ఎక్కడా, ఎప్పుడూ అపచారాలకు తావు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని ఈవో హామీ ఇచ్చారు.
- స్వామివారి ప్రతి కార్యక్రమం కన్నుల పండుగగా, ఉత్సవ వాతావరణంలో భక్తులందరికీ ఆనందాన్ని పంచుతూ భక్తుల సమక్షంలో నిర్వహించబడాలని స్పష్టం చేశారు.

**ప్రసాదాల తయారీలో ‘అత్యుత్తమ’ నాణ్యత..**స్వామివారి ప్రసాదంలో వినియోగించే ప్రతి పదార్థం నాణ్యత (క్వాలిటీ) అత్యున్నతంగా ఉండాలి. దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ సూచించినమేరకే, అత్యుత్తమ నాణ్యత గల నెయ్యిని

- తరువాయి 2లో..

# కాకినాడ మహా వైభవానికి ప్రణాళిక

## నగర ప్రముఖులు మేధోమధనం

- మెరుగైన మౌలిక వసతులు, గ్రీన్ సిటీ దిశగా ప్రస్థానం : ఎమ్మెల్యే వనమాడి అధ్యక్షతన కీలక సమావేశం
- నగర ప్రముఖులు, మేధావులు, వ్యాపార వర్గాలతో ఆత్మీయ సమావేశం
- పారిశుధ్యం, ట్రాఫిక్, రోడ్డు, డ్రైనేజీ వ్యవస్థలపై కీలక చర్చ.
- అందరి సలహాలు, సూచనలతో ‘ప్యారడైజ్ సిటీ’ని మరింత అభివృద్ధి చేస్తామని హామీ

**ఉమ్మడి గోదావరిజిల్లాల సూర్యబ్యూరో :**







చారిత్రక నగర కాకినాడ అభివృద్ధికి పరుగులెత్తించే లక్ష్యంతో, నగర ప్రగతికి సంబంధించిన సూచనలు, సలహాల స్వీకరణ కోసం శనివారం ఉదయం సరోవర్ పోర్టికో హెూటల్‌లో ఒక ఉన్నత స్థాయి మేధోమధన సమావేశం జరిగింది. కాకినాడ నగర సమగ్రాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని,నగర ప్రముఖులు, మేధావులు అందించే సలహాలు, సూచనల ఆధారంగా రాబోయే కాలంలో కాకినాడను మరింత అద్భుతంగా తీర్చిదిద్దడం జరుగుతుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు స్పష్టం చేశారు. శనివారం స్థానిక సరోవర్ పోర్టికో హెూటల్‌లో నగర ప్రముఖులు, మేధావులు, వ్యాపార వర్గ నేతలు మరియు నగర పాలక సంస్థ అధికారులతో కలిసి ఎమ్మెల్యే కొండబాబు ఒక ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన నగర ప్రగతిపై అంది అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ‘ప్యారడైజ్ సిటీ’ గా ప్రఖ్యాతి గాంచిన కాకినాడను మరింత మెరుగుపరచడానికి నగర ప్రముఖులు, మేధావులు,వ్యాపారవర్గాలు తప్పకుండా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ముఖ్యంగా

- తరువాయి 2లో..

# శృంగార వల్లభ స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే చినరాజప్ప



**పెద్దాపురంరూరల్, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభస్వామిని శనివారం పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, ఆయన తనయుడు నిమ్మకాయల రంగనాగ్ దర్శించుకున్నారు.వీరికి ఆలయ సాంప్రదాయం ప్రకారం దేవస్థాన ఛైర్మన్ మొయిళ్ళసంధ్య కృష్ణమూర్తి, కార్యనిర్వాహణాధికారి వడ్డి శ్రీనివాసరావు, వేదపండితుల ఆధ్వర్యంలో స్వాగతం పలికి తదుపరి స్వామివారి దర్శనం కల్పించి, వేద ఆశీర్వచనాలు, స్వామి వారి ప్రసాదం అందజేసారు.స్వామివారిని వేలాదిసంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది.ఈసందర్భంగా కార్యనిర్యాణాధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.1,42,290/-, అన్నదాన విరాళాల ద్వారా రూ.67,143/-లు, కేశఖండన ద్వారా రూ.5,329/-, తులాభారం ద్వారా రూ.300/- లడ్డూ ప్రసాదాల ద్వారా రూ.19,635/- మొత్తం రూ.2,34,688/-లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు.వేదపండితులు ఆధ్వర్యంలో స్వామివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహెూర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని,

- తరువాయి 2లో..

# ఆదిత్య యూనివర్సిటీలో "ఉస్తాద్ భగత్ సింగ్" సాంగ్ రిలీజ్



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ జనసేన పార్టీ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా "ఉస్తాద్ భగత్ సింగ్" రూపొందుతున్న విషయం విదితమే. ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యేర్నేని, వై.రవిశంకర్, చేకూరి మోహన్ నిర్మించిన ఈ సినిమాకు హరీష్ శంకర్ దర్శకత్వం వహించాడు. పవన్ కళ్యాణ్‌కు జంటగా శ్రీలీల నటిస్తున్న ఈ సినిమాలో సాక్షి వైద్య, అశుతోష్‌రాణా ప్రధాన పాత్రల్లో నటించిన ఈసినిమా ఫస్ట్‌గ్లింప్స్‌ను పవన్‌కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా పోస్టర్‌ను సెప్టెంబర్ 2న విడుదల చేశారు. అలాగే శనివారం ఆదిత్య యూనివర్సిటీలో సాంగ్‌ను విడుదల చేయడం జరిగింది. ఆదిత్య యూనివర్సిటీ ప్రో. ఛాన్సలర్ డా.నల్లమిల్లి సతీష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పాటను విడుదల చేసి చిత్ర బృదానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

సినిమా దర్శకుడు హరీష్ శంకర్, సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య సినీ విశేషాలను పంచుకున్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఈచిత్రంలో తన డైలాగ్‌లతోనే కాకుండా స్టెప్‌లతో సైతం ఆకట్టుకుంటారని అభిమానుల అంచనాలకు మించి ఈ చిత్రం ఉంటుందని తెలిపారు. నిర్మాత నవీన్ మాట్లాడుతూ యువతకు నచ్చే అన్ని అంశాలు ఈ చిత్రంలో పొందుపర్చారు అని చిత్రాన్ని అఖండ విజయం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పాటల రచయిత భాస్కర భట్ల, డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి, ప్రో.వైస్ ఛాన్సలర్ డా.ఏ.రమేష్ డీన్.డా.డి.కిషోర్, పాల్గొన్నారు. దేవి శ్రీ ప్రసాద్ తన దైన శైలిలో విద్యార్థులను ఉర్రుతలూగించారు.

# పిఠాపురం లోక్ అదాలత్‌లో 1012 కేసులు పరిష్కారం

**- 12వ అదనపు జిల్లా జడ్జి ఎం.శ్రీహరి**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా పిఠాపురం కోర్టుల ఆవరణలో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్ లో అత్యధికంగా 1012 కేసులు పరిష్కారమయ్యాయి. 12వ అదనపు జిల్లా జడ్జి ఎం శ్రీహరి ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో కక్షిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ పెండింగ్ కేసులు పరిష్కారానికి లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవడం ద్వారా ఖర్చులు, కాలం మిగులుతుందని తద్వారా పరిష్కారం లభిస్తుందన్నారు. అదాలత్‌లో పరిష్కారమైన కేసులు తుది తీర్పుగా గుర్తించాలని, అప్పీల్ కి వెళ్లే మార్గం ఉండదని, డబ్బు వృధా కాకుండా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. శనివారం కోర్టు హాల్ నందు విడివిడిగా నాలుగు బెంచ్‌ల నుండి కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కరించారు.

12వ అదనపు జిల్లా జడ్జి ఎం. శ్రీహరి ఆధ్వర్యంలో జరిగిన బెంచ్‌లో న్యాయవాది సిహెచ్ రమణి, సీనియర్ సివిల్ జడ్జి ఎం.బాబు ఆధ్వర్యంలో బెంచ్‌కి న్యాయవాది కే.అప్పారావు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం. విజయరామేశ్వరి ఆధ్వర్యంలో జరిగిన బెంచ్‌కి న్యాయవాది కే. నూకరాజు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వి.వెంకట అపర్ణ ఆధ్వర్యంలో జరిగిన బెంచ్‌కి న్యాయవాది వైవి నరసింహమూర్తి వ్యవహరించారు.

ఎంబిఓపి 25 కేసులు, సివిల్ 23 కేసులు, క్రిమినల్ 45 కేసులు, ఎన్ ఐ యాక్ట్ 6 కేసులు, ఎక్సైజ్ 21, ఎస్టిసి 845, అడ్మిషన్స్ 47 కేసులు, మొత్తం 1012 కేసులకు గాను రూ..3.65 ఆర్థిక లావాదేవీలు పరిష్కరించినట్లు తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేరుగ రాజారావు, ఏపీపీ బీ లక్ష్మణ దొర ఏజిపి మూర్తి, న్యాయవాదులు కక్షిదారులు పాల్గొన్నారు.

# సి.ఆర్.ఎం.టి సమస్యలపై కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా జయప్రదం చేయండి




**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సమగ్ర శిక్షలో పనిచేసే క్లస్టర్ రిసోర్స్ మొబైల్ టీచర్స్ వేతనాలు పెంచాలని, దూర ప్రాంతాల బదిలీలు ఆపాలని, హెచ్.ఆర్ పాలసీ, మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలని కోరుతూ కాకినాడ కలెక్టరేట్ వద్ద 15వ తేదీ ధర్నా చేపడుతున్నామని దీనిని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ క్లస్టర్ మొబైల్ టీచర్స్ యునైటెడ్ ఫోరం అసోసియేషన్ జిల్లా మీడియా సలహాదారు ఏ. వీర్రాజు, జిల్లా జాయింట్ సెక్రటరీ ఎమ్. శ్రీనివాస్ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 6 సంవత్సరాల నుండి సిఆర్‌ఎంటిల వేతనాలు ప్రభుత్వం పెంచలేదని, ధరలు చూస్తే విపరీతంగా పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. మినిమం టైం స్కేల్, హెచ్ ఆర్ పాలసీ ఇతర రాష్ట్రాలతో అమలు జరుగుతున్నాయని, ఆంధ్రప్రదేశ్లో కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పై డిమాండ్ల సాధన కోసం 15వ తేది సిఆర్‌ఎంటిలందరూ మాస్ క్యాజువల్ లీవ్ పెట్టుకుని కాకినాడ ధర్నా కార్యక్రమానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రిసోర్స్ పర్సన్స్ వర్కింగ్ అసోసియేషన్ సామర్లకోట మండల నాయకులు కే. ఉమామహేశ్వర రావు, తనూజ, నాగమణి పాల్గొన్నారు.

# సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన - ఎమ్మెల్యే రాజప్ప



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పరిపాలన చేస్తుందని, ప్రతీ కుటుంబానికి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి, అభివృద్ధి వైపు నడిపించడమే కూటమి ప్రభుత్వం ఉద్దేశమని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. శనివారం పెద్దాపురం మండలం, చంద్రమాంపల్లి గ్రామంలో ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ సిలిండర్ పంపిణీ కార్యక్రమం, భారత్ గ్యాస్ ఏజెన్సీ అధినేత ఎం.శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో కూటమి నాయకుల అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజప్ప చేతుల మీదుగా గ్యాస్ సిలిండర్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండలాధ్యక్షుడు మొయిళ్ళ కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు కొత్తెం వెంకట శ్రీనివాసరావు, చంద్రమాంపల్లి టిడిపి అధ్యక్షులు రేలంగి బుజ్జి, వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్లు రేలంగి వెంకట్రావు, జల్దాని సుబ్రహ్మణ్యం, రాసంశెట్టి బాపిరాజు, నీటి సంఘం ఉపాధ్యక్షులు మొయిళ్ళ వెంకటేశ్వరరావు, కొమ్మిరెడ్డి బుజ్జి, కేదారి నాగు, షేక్ రెహమాన్, పెంకే సత్తిబాబు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎంఓ చామంతికి ఘన సన్మానం



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారిగా, అకాడమిక్ మానిటరింగ్ అధికారి (ఏ ఎమ్ ఓ )గా పనిచేసిన చామంతి నాగేశ్వరరావు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి బదిలీ పై వెళ్లి నందుకు ఏపి సిఆర్ ఎమ్ టీచర్స్ యునైటెడ్ ఫోరమ్ తరుపున ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సన్మాన సభకు ఆంధ్రప్రదేశ్ క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ వర్కింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తరాల మీరా సాహెబ్, అధ్యక్ష వహించగా ముఖ్య ముఖ్య అతిథిగా ప్రస్తుత సీఎంఓ జోగిరెడ్డి ఆంధ్రప్రదేశ్ క్లస్టర్ మొబైల్ టీచర్స్ యునైటెడ్ ఫోరం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాంజీ ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సన్మాన సభలో మాట్లాడుతూ సమగ్ర శిక్ష విభాగంలో ఏఎమ్‌ఓగా, సీఎంఓగా ఐ.ఈ కోఆర్డినేటర్ గా పలు జిల్లా స్థాయి పదవులు అలంకరించి కష్టించి పని చేశారని అన్నారు. ముఖ్యంగా సమగ్ర శిక్ష విభాగంలో సిఆర్‌ఎంటిల సమస్యలు పరిస్కారం కోసం నాగేశ్వరరావు కృషి చేశారని అన్నారు. సిఆర్‌ఎంటిల అభివృద్ధి కోసం వారి సలహాలు సూచనలు ఇచ్చే వారిని అన్నారు. విద్యాశాఖ అభివృద్ధికి విద్యా శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అధికారులకు వారు వెన్నంటి ఉండి వారి అభివృద్ధి కోసం కృషి చేశారని అన్నారు. సమగ్ర శిక్ష విభాగం నుండి బదిలీ మీద వెళ్లిన ఈ విభాగానికి చామంతి సేవలు అవసరమని అన్నారు. ఈ సందర్భంగా సిఆర్‌ఎంటిలు తరపున దుస్సాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఏఎస్‌ఓ రాంబాబు, జేఏసీ నాయకులు చంటిబాబు, రామకృష్ణ, కాకినాడ జిల్లా పరిధిలో గల అందరు సిఆర్‌ఎంటిలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678
అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# ఉచ్చిలిలో కోడిపందాలు శిబిరంపై దాడి





**– 40 పుంజులు, రూ.6 వేలు స్వాధీనం – పదిమంది అరెస్ట్**

**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని ఉచ్చిలిలో కోడిపందాలు శిబిరంపై పోలీసులు ఆకస్మిక దాడి చేసి 10మందిని అరెస్ట్ చేయడంతోపాటు 40పందెం పుంజులు స్వాధీనం చేసుకున్నారు. ఉచ్చిలి శివారులో కోడి పందాలు నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్, ఆత్రేయపురం ఎస్సై ఎస్.రాము సిబ్బందితో దాడి చేసి ఉచ్చిలి గ్రామ శివారు ఏటిగట్టు దిగువన కోడిపందాలు నిర్వహించుటకు ప్రయత్నాలు చేస్తున్న సమయంలో ఆకస్మిక దాడులు చేశారు. పోలీసుల దాడిలో పదిమందిని అరెస్టు చేసి, వారి వద్దనుండి రూ.6వేలు మరియు 40 కోడిపుంజులు స్వాధీనపరచుకున్నట్లు ఎస్సై రాము తెలిపారు. వారిపై కేసు నమోదు చేసినట్లు, కోర్టులో హాజరు పరుస్తున్నట్లు ఎస్సై తెలిపారు. పందెం రాయుళ్ళు నెల్లూరు, చిత్తూరు తదితర ప్రాంతాల నుండి ఈ పందాలకు వచ్చారంటే కోట్ల రూపాయలతో కోడిపందాలు నిర్వహించేందుకు ఏర్పాటు చేసుకున్నారు. గతంలో రావులపాలెం సిఐగా పనిచేసిన రామాంజనేయులును ఎసిబికి పట్టించిన రాజు కూడా ఉండటం గమనార్హం. జరిపిన దాడుల్లో 40 మందికి పైగా పందెంరాయుళ్ళను అదుపులోకి తీసుకోగా, రాజకీయ ఒత్తిడితో పదిమందిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. నిబంధన ప్రకారం స్వాధీనం చేసుకున్న కోడిపుంజులను పోలీస్ స్టేషన్‌కు తరలించవలసి వుండా, పోలీస్ స్టేషన్ సమీపంలో కోడిపందాలకు వినియోగించే కోడి పుంజులు కనిపించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

## ఉత్సాహంగా సాగుతున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్శిటీ వాలీబాల్ టోర్నమెంట్



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జెఎన్‌టియుకె క్రీడా ప్రాంగణంలో ఈనెల 10వ తేదీ నుండి 14వ తేదీ వరకు అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్శిటీస్ (ఏఐయు) సహకారంతో జెఎన్‌టియుకె, ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల, సురంపాలెం మరియు రాజీవ్ గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ సైన్సెస్, కాకినాడ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్శిటీ వాలీబాల్ టోర్నమెంట్ శనివారం విజయవంతంగా కొనసాగింది. శనివారం జరిగిన పోటీలలో చెన్నై లోని తమిళనాడు ఫిజికల్ ఎడ్యుకేషన్ స్పోర్ట్స్ యూనివర్సిటీ పై మంగళగంగోత్రి లోని మంగళూరు యూనివర్సిటీ 3-0 తేడాతోను, చెన్నై లోని అన్నా యూనివర్సిటీ పై కొట్టాయం లోని మహాత్మా గాంధీ యూనివర్సిటీ 3-1 తేడాతోను, కేరళ లోని కేరళ యూనివర్సిటీ పై తమిళనాడు లోని భారతియార్ యూనివర్సిటీ 3-2 తేడాతోను, మంగళగంగోత్రిలోని మంగళూరు యూనివర్సిటీ పైచెన్నైలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీ 3-0 తేడాతోను, కొట్టాయంలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీ పై కేరళ లోని కాలికట్ యూనివర్సిటీ 3-0 తేడాతో గెలుపొందినట్లు టోర్నమెంట్ కన్వీనర్ డా.జి.శ్యామ్‌కుమార్ మరియు టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డా.జి.పి.రాజు తెలిపారు.

# పశువులశాల అగ్ని ప్రమాద బాధితునికి సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ రూ.10 వేలు సహాయం

**– బాధితులకు అండగా ఉంటామని భరోసా**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** రామచంద్రపురం రూరల్ చోడవరం గ్రామంలో గత రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో మూడు పశువులు తీవ్రంగా గాయపడటంతో పాటు, పెద్ద గడ్డివాము, ఒక మోటార్ బైక్ కాలిపోయిన ప్రమాదంలో బాధితులను సత్యం వాసంశెట్టి పౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం శనివారం సంఘటన స్థలానికి వెళ్లి పరామర్శించారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశాల మేరకు బాధితులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చి, రూ.10 వేలు ఆర్థిక సహాయం, నిత్యవసర సరుకులు అందించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. చోడవరంకు చెందిన కొమ్ము ఇమ్మానియేలు స్థలంలో 3 పశువులు, దాని పక్కనే ఐదు ఎకరాల గడ్డి వాము ఉన్నాయి. శుక్రవారం అర్ధ రాత్రిలో అగ్ని ప్రమాదం జరగడంతో పశుపాకతో పాటు, గడ్డివాము, సమీపంలో ఉన్న పువ్వల లోవరాజు అనే వ్యక్తి ద్విచక్ర మోటార్ సైకిల్ పూర్తిగా కాలిపోయింది. పశువులకు ఉచిత వైద్యం అందించి, బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం హామీ ఇచ్చారు. మంత్రి సుభాష్ ద్వారా మినీ గోకులం మంజూరుకు సహకరిస్తానన్నారు. అలాగే బాధితునికి చోడవరం వీఆర్వో పంపన విష్ణుమూర్తి వెయ్యి రూపాయలు ఆర్థిక సాయం అందించగా, ప్రమాద ధాటికి ప్రక్కన ఉన్న ఇంటికి నష్టం వాటిల్లగా మాజీ సర్పంచ్ బిక్కిన వెంకటేశ్వరరావు రూ.2 వేలు ఆర్థిక సహాయం చేశారు. పశుసంవర్ధక శాఖ ఏడి రామకృష్ణ, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ విజయ దుర్గ, రామచంద్రపురం రూరల్ మండల టిడిపి అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, యూనిట్ ఇన్చార్జి చింతపల్లి త్రిమూర్తులు, బూత్ ఇంచార్జ్ మోర్త చినబాబు, సొసైటీ అధ్యక్షులు నూనె లక్ష్మయ్య చౌదరి, గ్రామ అధ్యక్షులు బిక్కిన శివ, జానకి రామయ్య, నీటి సంఘం అధ్యక్షులు బిక్కిన జగన్నాథ చౌదరి, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో సహజ యోగ సమతుల్య జీవనం



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** స్థానిక సాంబమూర్తినగర్‌లో గల ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాలలో సహజ యోగం సమతుల్య జీవనం అనే ప్రోగ్రాం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్ నాయుడు మాట్లాడుతూ మానవుల ఆధ్యాత్మిక ప్రయాణంలో స్త్రీ పాత్ర అత్యంత కీలకమైనది. పురుషులు నిత్యజీవితంలో తమ చుట్టు ఉండే స్త్రీలను గౌరవించడం ద్వారా తమ సూక్ష్మ శరీరం లోపల శక్తి కేంద్రాలను లేదా షట్చక్రాలను చైతన్యవంతం చేసుకోవచ్చు అనితేలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ తమ సోదరీమణులను గౌరవించినప్పుడు, ఎడమవైపు విశుద్ధి చక్రం చైతన్యవంతం అవుతుంది. తన భార్యను గౌరవించినప్పుడు ఆమె తన ఇంటికి గృహ లక్ష్మి కాబట్టి ఎడమవైపు నాభీ చక్రం చైతన్యవంతం అవుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థినులకు సహజయోగ వాళ్ళు శ్రీ మాతాజీ నిర్మలాదేవి అనుసరించిన ప్రబోధించిన స్త్రీ ధర్మాలను చక్కగా వివరించి నేర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్ పి.సురేఖ దేవి, యమ్.శ్రీనివాస రావు, అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.నవ్య, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎన్.సత్యవతి, సహజయోగ అనుచరులు కె.వి.రాఘవ రావు, యు.నారాయణ మూర్తి మరియు వారి బృందం మరియు ప్రధమ సంవత్సరం మైక్రోబయోలజి విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఘనంగా బివిసి అక్షర్ ఇంటర్నేషనల్ స్కూల్ క్రీడోత్సవం



**అల్లవరం,మేజర్‌న్యూస్ :** అల్లవరంలోని బివిసి అక్షర్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో శనివారం నిర్వహించిన వార్షిక క్రీడోత్సవం ఘనంగా, ఆనందోత్సాహాల మధ్య జరిగింది. కార్యక్రమానికి జాతీయస్థాయి క్రీడా ప్రముఖులు వి.ఆర్.రుద్ర (నేషనల్ బాస్కెట్‌బాల్ కోచ్), ఆకుల సునీల్ (ప్రముఖ బాడ్మింటన్ ప్లేయర్) ముఖ్య అతిథులుగా హాజరయ్యి మాట్లాడుతూ క్రీడలు కేవలం శారీరక దృఢత్వానికే కాక, నాయకత్వ లక్షణాలు, టీమ్ స్పిరిట్‌ను పెంపొందించడానికి ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. గత వారం రోజులుగా పాఠశాలలో వివిధ రకాల క్రీడా పోటీలు నిర్వహించి, ముగింపు వేడుకలో, ఆయా పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతులమీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ కార్యక్రమాలు, విద్యార్థుల ప్రతిభను చాటే సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

బివిసి గ్రూప్ ఛైర్మన్ బోనం కృష్ణ సతీష్, ఎండి విజయలక్ష్మి మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వడం యొక్క ఆవశ్యకతను నొక్కి చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సతీమణివ, పలువురు ప్రముఖ డాక్టర్లు, అమలాపురం రూరల్ సిఐ ప్రశాంత్ కుమార్, తమ పిల్లలు ఇదే పాఠశాలలో చదువుతుండటంతో కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఉజ్వల 3.0 గ్యాస్ కనెక్షన్లను పంపిణీ చేసిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఏలేశ్వరంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన 3.0 పథకం ద్వారా మంజూరైన గ్యాస్ కనెక్షన్లను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబి, లబ్ధిదారులకు అందజేశారు. శనివారం ఏలేశ్వరం ప్రత్తిపాడు మండలాలలో 500 మంది లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ కనెక్షన్లను ఎమ్మెల్యే సత్య ప్రభ కూటమి పార్టీ శ్రేణులతో కలిసి పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మహిళల అభ్యున్నతికి పాటు పడటం జరుగుతుందని అన్నారు. మహిళా పక్షపాతి ప్రభుత్వం కూటమీ ప్రభుత్వమని ఆమె కొనియాడారు. నియోజకవర్గం లోని కట్టెల పొయ్యి లేకుండా చెయ్యాలని లక్ష్యంతో గ్యాస్ పొయ్యి ఉండాలని ఎన్డీఏ ప్రభుత్వం ప్రతి ఇంటికి ఉచితంగా ఉజ్వల పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లను అందజేయడం జరుగుతుందని అన్నారు. మహిళలకు అధిక ప్రాధాన్యతను ఇస్తూ మహిళ అభ్యున్నతే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం నడుస్తుందని తెలియజేయడానికి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, డ్వాక్రా రుణాల ద్వారా మహిళలు ఆర్థికంగా బలోపేతం చేయడం, మహిళలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు.

నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు గ్యాస్ ఏజెన్సీల ద్వారా ఈ పథకం ద్వారా సుమారు 2000 మంది లబ్ధిదారులకు అందించనున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖాదీ చిన్న పరిశ్రమల శాఖల వైస్ చైర్మన్ కొమ్ములు కన్నబాబు, బొదిరెడ్డి గోపి, అలమండ చలమయ్య, మూది నారాయణస్వామి, జ్యోతుల పెదబాబు, అమరాది,వెంకట్రావు, పెంటకోట మోహన్ సూతి భూరయ్య, బస్వా ప్రసాద్, కోనాల వెంకటరమణ పెంద్ర శ్రీను, ఎండగుడి నాగబాబు, బుద్ధ ఈశ్వరరావు, అవసరాల సూరి ప్రకాష్ రావు, నూకతాటి ఈశ్వరుడు, అరక రాజు, జగతాపు సూరిబాబు, పల్ల గోపి, గట్టిం వెంకటరమణ, రెడ్డి రాజు, జొన్నాడ వీరబాబు, వైభోగుల సుబ్బారావు, మాగాపు వీరబాబు, కోరుకొండ నూకరాజు, తదితర కూటమిపార్టీ నాయకులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌లో 2488 కేసులు రాజీ







పెద్దాపురం, మేజర్ న్యూస్ : హై కోర్టు మరియు జిల్లా కోర్టు వారి ఆదేశానుసారం శనివారం పెద్దాపురం అన్ని కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడినది. ఈ లోక్ అదాలత్ నకు మొత్తం మూడు బెంచ్ లను ఏర్పాటు చేయడం జరిగినది. మొదటి బెంచ్‌నకు ఎం. శ్రీహరి ఏడవ అదనపు జిల్లా జడ్జి (ఇంచార్జి); ఎస్.మురళి శ్రీనివాస్, అడ్వకేట్ మెంబర్లుగా, రెండవ బెంచినకు డాక్టర్ కె.దీపదైవ కృప , సినియర్ సివిల్ జడ్జి, పద్మాసని, అడ్వకేట్ మెంబర్లుగా మరియు మూడువ బెంచ్ నకు దేవి రత్న కుమారి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, పెద్దాపురం, గణేష్, అడ్వకేట్ మెంబర్లుగా వ్యవహరించారు. ఈ నేషనల్ లోక్ అదాలత్ నకు వివిధ కేసులలో వచ్చిన కక్షిదారులకు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అయిన సత్యనారాయణ మరియు దొంతమూరు చైతన్య పాలి అదినేత గోర్రిపాటి చంద్ర శేఖర్ మరియు విజయశాంతి. లాయర్ యస్. విశాలాక్షి పులిహోర మరియు త్రాగునీరు పంపిణీ చేయడం జరిగినది.

ఈ పంపిణి కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొనడం జరిగినది. ఈ జాతీయ లోక్అదాలత్లో మొత్తం 2,488 కేసులు (సివిల్ కేసులు 31 క్రిమినల్ కేసులు 2457) రాజీ చేయడం జరిగినదనినిని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ, ఒక ప్రకటనలో భాగంగా తెలిపారు.

# ఘనంగా బాప్టిస్ట్ ఫీల్డ్ కౌన్సిల్ క్రిస్మస్ వేడుకలు



సామర్లకోట, మేజర్ న్యూస్ : క్రైస్తవ సోదరులు, పాస్టర్లు ఐక్యత కలిగి ఉండాలని, సామర్లకోట మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజెస్ పేర్కొన్నారు. శనివారం సామర్లకోట బుధవారం మార్కెట్ వద్ద గల సెంటినరీ బాప్టిస్ట్ సంఘం నందు సామర్లకోట ఫీల్డ్ కౌన్సిల్ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఫీల్డ్ కౌన్సిల్ అధ్యక్షులు కే.సంజీవరావు ఆధ్యర్యంలో జరిగిన కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్య అతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజెస్ హాజరై మాట్లాడుతూ ఇటీవల క్రైస్తవులపై,చర్చిలపై దాడులు జరుగుతున్నాయని, అటువంటి సమయంలో క్రైస్తవులు అందరూ ఐక్యతతో కలిసి ఉండి ఖండించి,వారికి అండగా నిలబడాలని పేర్కొన్నారు.అనంతరం సెంటినరీ బాప్టిస్ట్ సంఘం కాపరి జి.మోజెస్ కుమార్ దైవ సందేశాన్ని అందజేసారు. అంతకు ముందు ఈ క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథులుగా కార్మిక సంఘం నాయకులు మరియు సీనియర్ వైసిపి నాయకులు దవులూరి సుబ్బారావు హాజరై క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాటలు పోటీలు,బైబిల్ క్విజ్ నిర్వహించి ముఖ్య అతిథులు చేతులు మీదుగా బహుమతి ప్రదానం నిర్వహించారు.అనంతరం కేక్ కటింగ్ నిర్వహించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ కౌన్సిల్ కార్యవర్గం యం.డి.వి.ప్రసాద్, ఆర్.విజయ్ కుమార్, ఐ.ఈ జీవన్ కుమార్, యు.నూకరాజు, జి.జాన్, ఎన్.మోషే, పాస్టర్లు ఏం.సల్మాన్ రాజ్, బి.జాన్ బాబు, బీవీ రాజు, వి.జాన్, ఆర్.లాజర్స్, ఏం.ఎ జేమ్స్, సల్లూరి కళ్యాణ్, పిట్టా సత్యనారాయణ వివిధ సంఘాల పాస్టర్, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 15న జిల్లాలో 'మీకోసం' ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**– కలెక్టర్ కీర్తి చేకూరి**



రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు డిసెంబర్ 15 సోమవారం రోజున జిల్లా కలెక్టరేట్ నుంచి గ్రామ/వార్డు సచివాలయాల వరకు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం" కార్యక్రమం యథావిధిగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల అర్జీలను స్వీకరించి తక్షణ పరిష్కార చర్యలు చేపడతామని తెలిపారు. అర్జీదారులు తమ వినతులను వీవవనశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని, అర్జీల స్థితి తెలుసుకోవడానికి 1100 నంబర్‌ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని సమర్థవం తంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని, వికలాంగులకు అనుకూల వసతులు కల్పిం చాలని అధికారులను ఆదేశించారు. అలాగే, వాట్సాప్ గవర్నెన్స్ నంబర్ 95523 00009 ద్వారా పౌర సేవలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.

## దుగ్గిరాల వెంకట కృష్ణంరాజు దంపతులను ఘనంగా సన్మానించిన గండేపల్లి వాసులు



గండేపల్లి, మేజర్ న్యూస్ : గండేపల్లి గ్రామంలో 18 వ సంవత్సరం మాలధారణ చేసి శబరిమలై యాత్రకు బయలుదేరుతున్న దుగ్గిరాల వెంకట కృష్ణంరాజును గండేపల్లి గ్రామంలో ప్రతి సంవత్సరం అయ్యప్ప మాల దారణ చేయుచున్న గండేపల్లి అయ్యప్ప స్వామి భక్త బృందం వెంకట కృష్ణంరాజు దంపతులను, కలియుగదైవం శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బొల్లంరెడ్డి రామకృష్ణ మాట్లాడుతూ, గండేపల్లి గ్రామం నుండి ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వామి మాలాధారణ తీసుకుని శబరిమలై వెళ్లే స్వాములలో, 18 సంవత్సరాలు పూర్తి చేసుకొని సంపూర్ణ గురుస్వామిగా ఒకరైన ఉండటం ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు. గండేపల్లి గ్రామంలో అన్నదాన ట్రస్టు ఏర్పడి మూడు పూటలా భక్తుల, స్వాముల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమం జరుగుతుందని తెలియజేశారు. రాబోయే కాలంలో జగ్గంపేట శాసనసభ్యులు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు శ్రీశ్రీ జ్యోతుల నెహ్రూ వారి సహాయ సహకారాలతో, భక్తులు ప్రజల ఆర్థిక సహాయంతో అన్నదాన ట్రస్టు బిల్డింగ్ పైన అయ్యప్ప స్వామి వారి ఆలయ నిర్మాణం జరుగుతు ందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బొల్లం రెడ్డి రామకృష్ణ, పెనుగాడి సూర్యనారాయణ (సూరిబాబు),పల్లి మణికంఠ, నల్లి దుర్గారావు, పైల వెంకన్న, వాసిరెడ్డి రాము, మాదేటి వెంకటేశులు, బడిగంచుల రాంజీ, ప్రసాదు ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## అన్నవరప్పాడు వెంకన్నను దర్శించుకున్న డిఆర్ఓ సీతారామమూర్తి



పెరవలి, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా రెవిన్యూ అధికారి పి.సీతారామమూర్తి దంపతులు డిసెంబర్ 13వ తేదీ శనివారం అన్నవరప్పాడు శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి మీసాల రాధాకృష్ణ అన్నవరప్పాడు గ్రామస్తులు ఓసూరి బాల నాగేశ్వరరావు, రంగినీడి కట్లయ్య, వీఆర్వోలు వెంపటి శ్రీనివాస్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తజన సంద్రంగా వాడపల్లి దివ్యక్షేత్రం





– భక్తవత్సలుడికి భక్తుల నీరాజనాలు

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కలియుగ వైకుంఠం వాడపల్లి వెంకటేశ్వరస్వామివారికి శనివారం భక్తులు నీరాజనాలు సమర్పించారు. ఉదయం వేకువజామునే సుప్రభాత సేవ అనంతరం స్వామివారికి నీరాజనం మంత్రపుష్పం తదితర పూజాకార్యక్రమాలు అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించి, అనంతరం భక్తులకు దర్శనాలు కల్పించారు. రాష్ట్ర నలుమూలలనుంచి కాలినడకన వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. ఆలయ ప్రాంగణమంతా భక్తుల గోవింద నామస్మరణతో ప్రతిధ్వనించింది. వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు ఏర్పాట్లను పూర్తిచేసి పర్యవేక్షించారు. వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ, అన్నదానం నిర్వహించారు.

ఆర్టీసీ అధికారులు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏలేశ్వరం, ఏలూరు, రాజమహేంద్రవరం, గోకవరం, విజయవాడ, విశాఖపట్నం నుండి ప్రత్యేక బస్సులు నడిపారు. వచ్చిన భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా సిఐ విద్యాసాగర్, ఎస్సై ఎస్.రాము తన సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. స్వామివారి ఆదాయం రూ.55 లక్షలు సమకూరింది.

## అంగన్వాడీ కార్యకర్తలు స్మార్ట్ ఫోన్స్ ద్వారా మెరుగైన సర్వీసులు అందించాలి



– ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** అంగన్వాడీ కార్యకర్తలు స్మార్ట్ ఫోన్స్ ద్వారా మెరుగైన సర్వీసులు అందించాలని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పిలుపునిచ్చారు. స్థానిక షాదీ ఖానాలో జగ్గంపేట సిడిపిఓ ఎం.పూర్ణిమ ఆధ్వర్యంలో అంగన్వాడి సూపర్వైజర్, మానిటరింగ్ సిబ్బందికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా 190 స్మార్ట్ ఫోన్స్‌ను శనివారం జగ్గంపేటలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ సిబ్బంది స్మార్ట్ ఫోన్స్ ద్వారా మేలైన సర్వీసులు అందించాలని, డిజిటలైజేషన్ కోసమే స్మార్ట్ ఫోన్స్ అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, అత్తులూరి నాగబాబు, కొత్త కొండబాబు, బుర్రి సత్తిబాబు, వేములకొండ జోగారావు, నాండ్ల చిరంజీవి, రాయి సాయి, పీలా మహేష్, బుసాల విష్ణు, చంద్రశేఖర్, సూపర్వైజర్స్, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సాయి హాస్పిటల్స్ వారి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట, మేజర్ న్యూస్ : స్థానిక రావులమ్మ నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో జగ్గంపేట సాయి హాస్పిటల్స్ వారి నూతన సంవత్సర క్యాలెండర్ను జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ శనివారం ఆవిష్కరించి ప్రతులను నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా సాయి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ముందు ఎర్రబాబు మాట్లాడుతూ మా ప్రియతమ నాయకులు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా మా హాస్పటల్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించుకున్నామని కంప్లీట్ అండ్ ఎమర్జెన్సీ కేర్ మా హాస్పటల్లో లభిస్తుందని జగ్గంపేట, రాజమండ్రి, పాలకొల్లు లలో మా హాస్పటల్ కు బ్రాంచీలు కలవని మా వద్ద ఎన్టీఆర్ వైద్య సేవ సదుపాయం 24 గంటలు అంబులెన్స్ సర్వీస్ తోపాటు అన్ని రకాల వైద్య సేవలు లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రేఖ బుల్లి రాజు, ముసిరెడ్డి నాగేశ్వరరావు, ఎస్ బాబు, గొంతున అప్పలస్వామి (రాజు), పీలా మహేష్, కాకరపల్లి కామేష్, కందుల సీతారాం, అడపా తాతాజీ, పుర్రే సూరన్న, కొత్తపల్లి చంటిబాబు, సిహెచ్ శ్రీనివాస్, దాట్ల సుబ్బరాజు, తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయండి




పెద్దాపురం, మేజర్ న్యూస్ : డిశంబర్ 31 నుండి జనవరి 4 వరకు విశాఖపట్టణంలో జరుగుతున్న 18వ అఖిల భారత మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం సిఐటియు ఆధ్వర్యంలో పెద్దాపురం మెయిన్‌రోడ్‌లో ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి క్రాంతికుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో మొదటిసారి సిఐటియు అఖిల భారత మహాసభలు నిర్వహిస్తున్నామని, 27వ తేది నుండి శ్రామిక ఉత్సవాలు నిర్వహించడంతో పాటు, కార్మికుల కళారూపాలు ప్రదర్శిస్తారని ఆయన తెలిపారు. డిశంబర్ 31న మహాసభలు ప్రారంభమై జనవరి 4వ తేది వరకు బహిరంగ సభ విశాఖ ఆర్‌కె బీచ్‌లో జరుగుతుందని దీనిని జయప్రదం చేయాలని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు మండలాధ్యక్షులు గడిగట్ల సత్తిబాబు, టి.ఎల్.పద్మ, చల్లా స్నేహలత, సావిత్రి, భాను, రత్నం, లక్ష్మీ, సత్య, రొంగల సుబ్బలక్ష్మీ, మాగాపు నాగు, తైనాల శ్రీను, సిరపురపు మరిడయ్య, జి.పెంటయ్య, కేదారి నాగు, యాసలపు రమేష్, నెక్కల నరసింహమూర్తి, నీలపాల సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ న్యాయవాదికి కేంద్ర ప్రభుత్వం స్టాండింగ్ కమిటీ పదవి

**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడకు చెందిన ఏపీ హైకోర్టు న్యాయవాది కోన ఎన్.డి.వి.రమణ రావు ను ఏపీ రాష్ట్ర హైకోర్టులో కేంద్ర ప్రభుత్వం తరపున స్టాండింగ్ కౌన్సిల్ గా నియమిస్తూ కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు విలువరించింది. రమణారావు మొదటగా కాకినాడ కోర్టులో కొంతకాలం ప్రాక్టీస్ చేసి అనంతరం రాష్ట్ర హైకోర్టులో గత 15 ఏళ్లు పైబడి ప్రాక్టీస్ చేస్తున్నారు. ఈయన కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి సుమారు 60 శాఖలకు సంబంధించిన కేసుల్లో ఏపీ రాష్ట్ర హైకోర్టులో తమ వాదనను వినిపించనున్నారు. ప్రభుత్వానికి, పేదలకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు. నూతనంగా నియమితులైన రమణారావును కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరి సుబ్రమణ్యం, ప్రధాన కార్యదర్శి చెక్కపల్లి వీరభద్రరావు, ట్రెజరీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాము శ్రీనివాసరావు, రెవెన్యూ ఉద్యోగుల సంఘం నాయకులు కే.రాజేశ్వరరావు, ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు టి.పృథ్వీరాజు, సీనియర్ న్యాయవాదులు వేపకాయల రామకృష్ణ ప్రసన్నకుమార్ పిల్లి శ్రీనివాస గౌడ్, జె.వి.రమణ, సయ్యద్ సాలార్ తదితరులు అభినందించారు.

## ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష




పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం జవహర్ నవోదయ విద్యాలయలో ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని, ప్రిన్సిపాల్ బి.సీతాలక్ష్మీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ఒక ప్రకటనలో భాగంగా తెలుపుతూ 7140 మంది విద్యార్థులు 32 సెంటర్లలో ధరఖాస్తు చేసుకోగా, 6034 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని, 1106 మంది విద్యార్థులు హాజరు కాలేదని, ఆమె తెలిపారు. శనివారం నిర్వహించిన నవోదయ ప్రవేశపరీక్షలో సాగర్ మున్సిపల్ హైస్కూల్‌నందు నవోదయ పరీక్ష విధానాన్ని ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి ఎం.భానుప్రకాష్ (ఎపిడి డ్వామా), జెఇ సతీష్ కుమార్‌తో కలసి పరిశీలించారు.

## పాదగయా క్షేత్రాన్ని దర్శించుకున్న సినీ దర్శకుడి హరీష్ శంకర్



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** సినీ దర్శకుడు హరీష్ శంకర్ పిఠాపురం పాద శ్రీ వల్లభ ఆలయం, పాదగయా క్షేత్రాలను శుక్రవారం తన మిత్ర బృందంతో కలిసి దర్శించుకున్నారు. ఉమాకుక్కుటేశ్వర స్వామి, శ్రీపాద శ్రీ వల్లభ దత్తాత్రేయ స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు నిస్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా దర్శకుడు హరీష్ శంకర్ మాట్లాడుతూ 22 ఏళ్లు అనంతరం పిఠాపురం శ్రీపాదుడు ఆలయానికి వచ్చినట్లు ఆయన తెలిపారు. ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రంలో తొలి పాట పెద్దాపురం పరిసర ప్రాంత సూరంపాలెం ఆదిత్య కళాశాలలో లాంచ్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ చిత్రం షూటింగ్ హైదరాబాద్, మద్రాస్, మైసూరు, మారేడుమిల్లి ప్రాంతాల్లో షూట్ చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు తెలిపారు. పిఠాపురం పట్టణం రావడం ఎంతో సంతోషంగా ఉందని ఇక్కడ స్వామి అమ్మవార్లను దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని, ఏదైనా చిత్రానికి పిఠాపురం పట్టణం వచ్చి ఆలయంలో పూజలు నిర్వహిస్తే ఆ చిత్రం విజయవంతం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# సిఎం చంద్రబాబు మాటే శాసనం





- రామచంద్రపురం రెవెన్యూ డివిజన్‌పై వైసీపీ చౌకబారు రాజకీయాలు
- పిల్లకాకుల...కావు కేకలు ప్రజలు నమ్మొద్దు
- ఉనికి కోసమే... ప్రజల్లో అలజడి సృష్టిస్తున్నారు
- వైసీపీ దిగజారుడు ప్రచారం నమ్మొద్దు
- వైసీపీ తీరుపై కూటమి నాయకుల ఫైర్

**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** రామచంద్రపురం రెవెన్యూ డివిజన్, సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయం యధాతథంగా కొనసాగుతుందని సాక్షాత్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చినా వైసీపీ నాయకులు చౌకబారు రాజకీయాలు చేస్తూ...ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని, పిల్లకాకుల కావుకేకలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పత్రికా విలేకరుల సమావేశంలో వాసంశెట్టి సత్యంతోపాటు, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవిల్లి శివ, ఎస్.కె.పి.పి. ట్రస్ట్ ఛైర్మన్ సలాది నాయుడు, కంచుమర్తి బాబురావు, కాటే సుబ్రహ్మణ్యంలు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ విషయమై రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సీఎంను రెండుసార్లు కలిసి స్పష్టమైన హామీ తీసుకున్నప్పటికీ వైసీపీ వాళ్ళు ప్రజలను తప్పుదారి పట్టిస్తూ నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. మా నాయకుడు చంద్రబాబు మాట తప్పే వాడు కాదని, ఈ విషయమై ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని వివరించారు. వైసిపి వాళ్లు తమ ఉనికిని కాపాడుకునే ప్రయత్నంలో భాగంగానే ఈ తరహా క్రియలకు పాల్పడుతున్నారని విమర్శించారు. రామచంద్రపురం సబ్ డివిజన్ తరలిపోతుందని వైసిపి వాళ్లకు ఎవరు చెప్పారో చెప్పాలని సవాల్ విసిరారు. మంత్రి సుభాష్ 18 నెలల కాలంలో సుమారు రూ.170 కోట్లుతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారన్నారు. ప్రజల్లో అలజడి సృష్టించి తప్పుడు ప్రచారం చేస్తే ప్రజలు తరిమి కొడతారని హెచ్చరించారు. త్వరలో ముఖ్యమంత్రితో జరగనున్న జిల్లా కలెక్టర్ల సమావేశం తర్వాత డివిజన్‌కు మరింత మేలు చేకూరనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కూటమి నాయకులు కంచుమర్తి బాబురావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమాన్ని, మంత్రి సుభాష్ నియోజకవర్గానికి చేస్తున్న ప్రగతి కోసం మాట్లాడలేక ఉనికిని కాపాడుకోవడానికి అభూత కల్పన ప్రచారం చేస్తున్నారని ఎండగట్టారు. రామచంద్రపురం డివిజన్ తరలిపోతే తన పదవికి రాజీనామా చేస్తానని సవాల్ చేశారు. మంత్రి సుభాష్ పాలన చూసి వైసీపీ నాయకులే టిడిపి పార్టీలోకి పెద్ద ఎత్తున జాయిన్ అవుతున్నారన్న విషయం మర్చిపోయారా.. అని ప్రశ్నించారు. రెవిన్యూ డివిజన్ విషయాన్ని మసిపూసి మారేడు కాయ చేస్తున్నారని విమర్శించారు. పట్టణ అధ్యక్షులు ఉండవెల్లి శివ మాట్లాడుతూ జిల్లాల విభజన చేసింది వైసీపీ పార్టీ కాదా.. దీనికి సమాధానం చెప్పాలి అంటూ విమర్శించారు. ఈ పరిస్థితికి కారణం వైసిపి అని, రాజకీయ స్వలాభం కోసం డ్రామాలు ఆడుతున్నారన్నారు. ఎస్కెపి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాట్లాడుతూ వైసిపి అసత్య ప్రచారం మానుకోవాలని, లేకుంటే ప్రజలు తగువిధంగా బుద్ధి చెబుతారని మండిపడ్డారు. కాటే సుబ్రమణ్యం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమం, మంత్రి సుభాష్ రాజకీయ ఎదుగుదల చూసి ఓర్వలేని వైసీపీ నాయకులు ఈ విధంగా దిగతాడు దిగజారుడు చర్యలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల మనోభావాలను దెబ్బతీస్తూ రాజకీయం చేయడం తగదని హితవు పలికారు. ఇకనైనా వైసీపీ వాళ్లు దిగజారుడు రాజకీయాలు మాని, నడుచుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు పట్టణ మాజీ అధ్యక్షులు కడియాల రాఘవన్, కవల నానాజీ, శివాలయం చైర్మన్ గణేష్ శర్మ, గడి గోవిందు, చిల్లి నాగేశ్వరరావు, నిదొమ్మలపాటి విజయలక్ష్మి, ఏసుదాసు, మురళి, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమ కంటే ఎక్కువ ఆదాయం తెచ్చేలా వ్యవసాయం అభివృద్ధి చెందాలి





- అన్నదాతలకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండదండలు అందిస్తుంది
- ఆత్మ కమిటీ ప్రమాణస్వీకార మహోత్సవంలో ఎమ్మెల్యే బండారు

**రావులపాలెం, మేజర్ న్యూస్ :** వ్యవసాయం చేయడం నామోషీ కాదని, వ్యవసాయం ద్వారా పరిశ్రమల కంటే ఎక్కువ ఆదాయం తీసుకువచ్చేలా అధునాతన పద్ధతులు రావాలనికొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. రావులపాలెం కాపుకళ్యాణ మండపం వేదికగా నూతనంగా నియమితులైన కొత్తపేట ఆత్మ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఆయన రెడ్డి సుబ్రహ్మణ్యం, రెడ్డి అనంత కుమారి, బండారు శ్రీనివాస్, ఆకుల రామకృష్ణ, కె.వి.సత్యనారాయణ రెడ్డి తదితరులతో కల్సి పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కొత్తపేట బ్లాకు ఆత్మ కార్యవర్గానికి సంబంధించి ఆత్మ కమిటీచైర్మన్‌గా నియమితులైన జక్కంపూడి సీతారామకృష్ణ బాలాజీ, జిల్లా రైతు సలహా కమిటీ సభ్యునిగా నియమితులైన కుదపా కృష్ణమూర్తి తదితరులతో ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఆయనమాట్లాడుతూ వ్యవసాయం నుంచి రూ.10వేలు, రూ.15వేలో కౌలు వస్తేచాలు అనికొందరు రైతులు అనుకుంటున్నారని అలాకాకుండా వ్యవసాయాన్ని స్వయం సమృద్ధికి ఆలంబనగా మార్చుకోవాలన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతుల అభివృద్ధికి నడుం కట్టాలనేదే ఆత్మ ప్రాజెక్ట్ ఉద్దేశ్యమని ఎమ్మెల్యే తెలిపారు. ప్రకృతి సేద్యం, పరిశోధన, పర్యటనలు, మార్కెటింగ్, సాంకేతిక అభివృద్ధి అందించడం ద్వారా దిగుబడులుపెంచడం చేస్తాయని తెలిపారు.వ్యవసాయ రంగ అభివృద్ధితో పాటు అన్నదాతల ఆర్థిక అభివృద్ధికి ఈ కమిటీలు ప్రణాళికలు రూపొందిస్తాయన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అసలు ఆత్మ కమిటీలు ఏర్పాటు జరగలేదని రైతులకు మేలు చేయాలన్న ఆలోచన లేకుండా అన్ని వ్యవస్థల్ని వైసీపీ నాయకులు నాశనం చేశారని విమర్శించారు. కూటమి అధికారంలోకి వచ్చాకనిప్రభుత్వం వ్యవసాయ అభివృద్ధికి అనేక సహాయకాలు అందిస్తుందని అన్నారు. డ్రిప్ వ్యవసాయానికి 90శాతం సబ్సిడీగా అందిస్తుందన్నారు. ఆక్వా రైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ అందిస్తుందన్నారు. స్వయం సహాయక మహిళలకు ఏదైనా వ్యవసాయ అనుబంధ పరిశ్రమ పెట్టుకుంటే 35శాతం సబ్సిడీ ఇస్తుందన్నారు. కర్షకుల్లో అవగాహన పెంచడం కోసం రైతన్నా మీకోసం కార్యక్రమం ఈమధ్యే జరుపుకున్నామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద ఆగస్టులో రూ.5వేలు, నవంబర్‌లో రూ.5వేలు జమ చేశామని, వచ్చే నెలలో మరో రూ.4వేలు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందన్నారు. మూడుగ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందుతున్నాయని, రూ.3వేల పింఛన్లు రూ.4వేలు అయ్యాయని,దివ్యాంగుల పింఛన్లు రూ.6వేలు అయ్యాయని, ఉచిత బస్సు పథకం అమలవుతుందని, ఇవన్నీ ఒక ఎత్తు అయితే వ్యవసాయం, రైతన్న బాగుండాలనే ఆలోచన మరో ఎత్తుగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. డిమాండ్ ఆధారిత పంటలు, ఫుడ్ ప్రాసెసింగ్ పై దృష్టి సారించిందన్నారు. పశుసంవర్ధకం, ఉద్యాన పంటలు వంటి వాటి అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు.

## చింతూరు క్రికెట్ ఆసోసియేషన్ (సిసిఎ) క్రీడలను ప్రారంభించిన జమాల్ ఖాన్



**చింతూరు, మేజర్ న్యూస్ :** చింతూరు క్రికెట్ ఆసోసియేషన్ (సిసిఎ) ఆధ్వర్యంలో 35 రోజులపాటు కొనసాగే క్రికెట్ క్రీడా పోటీలను శనివారం ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకెసి ట్రస్ట్ ఛైర్మన్ మొహమ్మద్ జమాల్ ఖాన్ రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుంటూ కరచాలనం చేశారు. ఎస్ఎఫ్ఐ ఎవెంజర్, సిసిఎ లు తొలి మ్యాచ్‌లో తలపడ్డాయి. టాస్ గెలిచిన ఎస్ఎఫ్ఐ ఎవెంజర్స్ బౌలింగ్ ఎంచుకుంది. ఈ మ్యాచ్‌లో సిసిఎ టీం గెలుపొందారు. ఈ సందర్భంగా జమాల్ ఖాన్ మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్య అభివృద్ధికి, గ్రామ, దేశాభివృద్ధికి ఎంతో దోహదపడతాయన్నారు. ఈ క్రీడలకు మొదటి బహుమతి రూ.50 వేలు, రెండవ బహుమతి రూ.30 వేలు, రన్నర్స్, విన్నర్స్‌కు మంచి విలువైన కప్పులను ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో స్థానిక పెద్దలు ఇల్లా చిన్నారెడ్డి, పి.సాల్మన్ రాజు, మండల అధ్యక్షులు లక్ష్మణ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఉపసర్పంచ్‌కి పరామర్శ



**అమలాపురం, మేజర్ న్యూస్ :** కాట్రేనికోన మండల పరిధిలోని ఉప్పూడి గ్రామ పంచాయితీ మాజీ ఉపసర్పంచ్, జనసేన నాయకులు రంబాల చౌదరిబాబు తండ్రి సుబ్బారావు ఇటీవల కాలంలో మృతి చెందారు. ఉప్పూడి ఆయన స్వగృహంలో సుబ్బారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించినవారిలో ముమ్మిడివరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ ఓగూరి భాగ్యశ్రీ, ఉప్పూడి సర్పంచ్ రంబాల రమేష్, ముమ్మిడివరం ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ బద్రి రమా, కాట్రేనికోన మండల జనసేన పార్టీ అధ్యక్షుడు మోకా బాలప్రసాద్, నాయకులు గాలిదేవర బుల్లి, బీమాల సూరినాయుడు, వంగా సీతారాం, మగాపు పట్టాభి, అత్తిలి బాబూరావు, మేడిశెట్టి పురుషోత్తం, పెమ్మిరెడ్డి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## శ్రీ చైతన్య స్కూల్‌లో ఘనంగా హ్యాపీ క్లబ్ ప్రోగ్రాం



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** రావులపాలెం శ్రీ చైతన్య స్కూల్‌లో ప్రైమరీ విద్యార్థులకు న్యూ అడాప్షన్ ప్రోగ్రాంలో భాగంగా హ్యాపీ క్లబ్ అనే కార్యక్రమం జరిగింది. ఈ ప్రోగ్రాంకు ప్రధానోపాధ్యాయులు జి.జగదీష్ అధ్యక్షత వహించారు. విద్యార్థులు క్రమశిక్షణగా ఉండాలని, పెద్దలను గౌరవించాలని, చదువుల పట్ల శ్రద్ధ వహించాలని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ముఖ్య అతిథిగా రీజనల్ ఇంచార్జ్ ఎం.వి.ఎల్. నరేష్ పాల్గొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రైమరీ ఇంచార్జ్ జి.బేబీకుమారి, డీన్ నాగేంద్ర, సి బ్యాచ్ ఇంచార్జి వై.ఎస్.ఎన్.మూర్తి, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ రాజేశ్వరి, ఎం.రాజు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.